


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

బుధవారం 27-10-2026 పేజీలు : 16


## భూపాలపల్లి జిల్లాలో నిత్యావసర సరుకులపై నిఘా కరువు?

కల్తీ వస్తువులతో సతమతమవుతున్న మధ్యతరగతి ప్రజలు

3 పేజీలో...

# రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంపీ, ఎమ్మెల్యేల భిక్షాటన

- కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే బ్రిడ్జిలను నిర్లక్ష్యం చేస్తుంది.
- కాంగ్రెస్ పై నిప్పులు చేరిగిన ఎంపీ అరవింద్, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి.
- మాధవ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద ఇందూర్ బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష.

నిజామాబాద్ అక్టోబర్ 27:( విజన్ ఆంధ్ర ) : రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందూర్ బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష చేపట్టారు. ఇందుకోసం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి లతోపాటు బీజేపీ నాయకులు భిక్షాటన చేశారు.



మాధవ నగర్ రైల్వే బ్రిడ్జికి నిధులు మంజూరు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని బీజేపీ నేతలు ఆరోపించారు.

9 పేజీలో...

## ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న కూలీలకు 13కెవి వైర్లు తగిలి నలుగురు కూలీలకు తీవ్ర గాయాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో మిట్టపల్లి రాజబాబుకు ఇందిరమ్మ ఇల్లు ఇటీవల మంజూరయ్యింది. స్లాబ్ చుట్టూ పరదగోడ నిర్మిస్తుండగా ఇంటి పైన



3 పేజీలో...

## పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

3 పేజీలో...

## అత్యాధునిక శస్త్రచికిత్సతో రోగికి ఉపశమనం




- చేతులు, కాళ్లలో తిమ్మిరిని నిర్లక్ష్యం చేయొద్దు
- డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలో విజయవంతమైన శస్త్రచికిత్స
- సకాలంలో వైద్య చికిత్సతో శాశ్వత వైకల్య ముప్పును తగ్గించవచ్చు

10 పేజీలో...

## కూకట్‌పల్లి
# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్

### అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

### ఆల్విన్ కాలనీ లోని ఓ అనుమతి లేని భవనం సీజ్

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని డివిజన్ లోగల అక్రమ సెల్లర్లు, అనుమతి లేని నిర్మాణాలపై ఎట్టకేలకు అధికారులు తమ కొరడా విసిరారు. వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలు సంబంధిత అధికారులు కళ్ళు తెరిపించి చేతికి పనికల్పించారు. అనుమతి లేని భవనాలను గుర్తించి సీజ్ చేయాలని నిర్ణయించారు. విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికలో ఈ నెల 18న ప్రచురర్ధమైన వార్త టౌన్ ప్లానింగ్ అధికారుల వృత్తిని గుర్తు చేసాయి. హడావిడిగా అక్రమ నిర్మాణాలను, అనుమతి లేని ప్రమాదకర సెల్లర్ ను గుర్తిస్తూ వాటిపై చర్యలకు సిద్ధమైయ్యారు. ఆల్విన్ కాలనీ ప్రధాన దారి పైప్లైన్ రోడ్డు లో అనుమతి లేని ప్రమాద కర సెల్లర్, అదనపు ఫ్లోర్ల తో నిర్మాణంలో ఉన్న భావన యజమాని అధికారుల మాటలను, నోటీసులను బేఖాతర్ చేస్తూ నిర్మించడం తో పాటుగా ఓ పార్టీకి చెందిన నేతను అడ్డుగా పెట్టుకొని నిర్మించడం తో పాటుగా అధికారులను అవహేళన చేసే విధంగా టూలెట్ బోర్డులను ఏర్పాటు చేసి సంబంధిత విభాగం అధికారులు ఏమీ చేయలేరన్నట్లు నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే ఆ నిర్మాణంపై

## జాతీయ రహదారిపై పప్పు లారీ బోల్తా..

10 పేజీలో...

## కెనాల్ లో పడి వృద్ధుడు మృతి



జన్నారం, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర) : కెనాల్ లో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలం లో చోటుచేసుకుంది.

6 పేజీలో...

# ప్రగతి నగర్ జెడ్పీ హైస్కూల్ ఆటస్థలాన్ని కాపాడాలి




- 3,300 చదరపు గజాల స్థలాన్ని అధికారికంగా గుర్తించి పరిరక్షించాలి
- స్థల వివాదంపై సమగ్ర విచారణ జరపాలి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- వచ్చే నెలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భారీ నిరసన: జేపీసీ నేత ఆకుల సతీష్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆటస్థలాన్ని పరిరక్షించాలని జేపీసీ నాయకుడు ఆకుల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులకు క్రీడా సదుపాయాలు కల్పించాల్సిన ఆటస్థలం విషయంలో వివాదం తలెత్తడం ఆందోళనకరమని పేర్కొన్నారు. సంబంధిత ప్రభుత్వ రికార్డులను పరిశీలించి స్థల హక్కులపై స్పష్టతనివ్వడంతో పాటు, ఆటస్థల పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం దాదాపు 700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ఆకుల సతీష్ తెలిపారు. పాఠశాలకు సంబంధించిన సుమారు 3,300 చదరపు గజాల ఆటస్థలం విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవసరమని వివరించారు. పాఠశాల, పార్కు స్థలానికి సంబంధించిన సర్వే నంబర్లు 164, 181లోని భూముల వివరాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించి, స్థల హద్దులను నిర్ధారించాలని ఆయన కోరారు. గత ఏప్రిల్ నుంచి కొందరు వ్యక్తులు పాఠశాల స్థలంపై హక్కులు కోరుతున్నట్లు జేపీసీ నాయకులు ఆరోపించారు. ఈ అంశంపై గతంలో నిరసన చేపట్టి, హైడ్రా సహకారంతో పాఠశాల స్థల పరిరక్షణకు కృషి చేసినట్లు తెలిపారు. తాజాగా సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దరఖాస్తుల నేపథ్యంలో ఆటస్థలానికి సంబంధించి మరోసారి వివాదం తెరపైకి రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. పాఠశాల స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, యాజమాన్య ఆధారాలు, ప్రభుత్వ రికార్డులు, సర్వే వివరాలు, సరిహద్దులపై సమగ్ర విచారణ జరపాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. స్థలానికి సంబంధించి అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటస్థలాన్ని అధికారికంగా గుర్తించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టి భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

### వచ్చే నెలలో భారీ నిరసన

విద్యార్థుల ఆటస్థలాన్ని కాపాడేందుకు వచ్చే నెలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిజాంపేట సర్కిల్ జేపీసీ నాయకుల భాగస్వామ్యంతో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆకుల సతీష్ ప్రకటించారు. ప్రగతి నగర్ ఫౌండర్స్‌గా చెప్పుకునే పెద్దలు సైతం ఈ అంశంపై స్పందించి, ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలిసి చర్చించిన అనంతరం ఆకుల సతీష్ ఈ డిమాండ్లను వెల్లడించారు. కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవులు, మాధవరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

## నిర్దేశిత గడువులో భూ రీసర్వే పనులు పూర్తి చేయాలి:

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ



మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ పట్టణ మండల పరిధిలోని సర్వే నంబర్లు 927, 929, 930, 946లో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణ మండల తహసీల్దార్ ఘన్సీ రామ్‌తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో అనుసరిస్తున్న విధానాలను, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వే నంబర్ 946లో ప్రభుత్వ భూముల రీసర్వే పనులు, 927, 929, 930 సర్వే నంబర్లలో ఆర్ఐ బృందం ఆధ్వర్యంలో ఆబాది సర్వే, గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులు చేపడుతున్నట్లు డీటీ బృందం, మండల సర్వేయర్ ఆమెకు వివరించారు. రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

## నీటి లీకేజీకి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి:

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఫైర్ స్టేషన్ సమీపంలో టీడీ గుట్ట వద్ద మంగళవారం నీటి లీకేజీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు.



నీటి లీకేజీని వెంటనే అరికట్టేందుకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత ఏఈని ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోగా మరమ్మతులు పూర్తి చేసి, నీటి లీకేజీని పూర్తిగా అరికట్టాలని స్పష్టం చేశారు.

---

# రామకృష్ణ వీధిలో చెట్ల కొమ్మల తొలగింపు..

- డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

### కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: జె. పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 28:రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. రామకృష్ణ వీధిలోని లాస్ట్ గేటు సమీపంలో గాలికి చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని లక్ష్మీనారాయణ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బంది సహకారంతో చెట్ల కొమ్మలను తొలగించి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. అదేవిధంగా గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు హైటెక్ మెషిన్‌ను రప్పించి సుమారు మూడు గంటలపాటు డ్రైనేజీ మెయిన్ లైన్లను శుభ్రం చేయించారు. అధ్యక్షుడు జె. పురేందర్ రెడ్డి స్వయంగా దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సతీష్, రామారావు, కళ్యాణ్, రామలింగం పంతులు, మున్సిపల్ సిబ్బంది వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీవాసులు ఏ సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చినా వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు.

---

# విద్యార్థులకు పోక్సో చట్టంపై న్యాయ అవగాహన




తానూర్ : అక్టోబర్ 27:విజన్ ఆంధ్ర: తానూర్ మండలంలోని బోసి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పోక్సో (గూజూగా) చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భైంసా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (జీఖీజవీ) గౌరవనీయులు శ్రీ వెంకటరమణసుహాస్‌ఆధ్వర్యంలోఈకార్యక్రమశీ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటరమణ సుహాస్ మాట్లాడుతూ, బాలబాలికలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు పోక్సో చట్టం కల్పిస్తున్న రక్షణ, బాలల హక్కులు, వేధింపులకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. బాలల భద్రతకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే ఇబ్బందులు, వేధింపుల గురించి భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలల రక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ పాల్గొని, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# కాంగ్రెస్ హామీలు నమ్మి రేషన్ డీలర్లు మోసపోయారు

## - మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ధ్వజం



గజ్వేల్, 27 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'గౌరవ వేతన సాధన సభ' అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి రేషన్ డీలర్లు ఈ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఇదే వేదికపై తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నాయకోటి రాజు మరియు వారి కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గత మూడేళ్లుగా గౌరవ వేతనం కోసం రేషన్ డీలర్లు ఆశగా ఎదురుచూస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నమ్మి డీలర్లు ఆశపడ్డారని, కానీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ వారిని నిలువునా నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి డీలర్లే బీఆర్ఎస్ పార్టీని ఓడించుకున్నారని గుర్తుచేశారు. పేదలందరికీ కడుపునిండా అన్నం పెట్టే రేషన్ డీలర్లను నేడు పస్తులుండే పరిస్థితికి ఈ కాంగ్రెస్ సర్కార్ తీసుకువచ్చిందని, వారి కోరికలు పూర్తిగా న్యాయబద్ధమైనవని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా పంపిణీ వ్యవస్థపై గానీ, రేషన్ డీలర్ల సాధకబాధకాలపై గానీ కనీస అవగాహన లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ డీలర్లకు క్వింటాలుకు ఇచ్చే కమిషన్‌ను 70 నుంచి 140 రూపాయలకు పెంచి ఆదుకున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. క్వింటాలుకు 300 రూపాయల కమిషన్, అలాగే నెలకు 5,000 రూపాయల గౌరవ వేతనం ప్రభుత్వం మంజూరు చేసే వరకు రేషన్ డీలర్లంతా పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డీలర్లకు ఇచ్చే కమిషన్, వేతనాలు పెంచని ప్రభుత్వం.. నిత్యావసర సరుకుల ధరలను మాత్రం ఆకాశాన్నంటేలా పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో సరైన ప్రణాళిక లేక ఏకంగా 600 కోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని పందికొక్కుల పాలు చేసిన అసమర్థ సర్కార్ కాంగ్రెస్ అని తీవ్రంగా ధ్వజమెత్తారు. రేషన్ డీలర్ల న్యాయమైన హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి తరఫున పోరాటాన్ని కొనసాగిస్తామని హరీష్ రావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ రీసర్వే పనులను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ



మహబూబ్‌నగర్ : హన్వాడ మండలం దొరసముద్రం గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సరిహద్దుల రీసర్వే పురోగతిపై తహశీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడి రీసర్వే నిర్వహణకు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు.

అనంతరం గ్రామ రైతులు, ప్రజలతో మాట్లాడి భూ రీసర్వే ద్వారా భూముల వివరాలు కచ్చితంగా నమోదు కావడంతో పాటు భూ హక్కులకు భద్రత లభిస్తుందని వివరించారు. రీసర్వే పనులను మరింత కచ్చితత్వంతో నిర్వహించేందుకు జీపీఎస్ రోవర్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే బృందాలకు గ్రామస్థులు, రైతులు సహకరించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## చౌటకూర్‌లో శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణ పనులు

### -స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి

చౌటకూర్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద భక్తులు, గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించే దిశగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన స్లాబ్ వేసే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి, ఎంపీడీవో కే. శంకర్, ఎంపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఉపసర్పంచ్ రామా గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరకల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, బాలు, వార్డు సభ్యులు బాలు, గోదేమియా తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి జిల్లాలో నిత్యావసర సరుకులపై నిఘా కరువు?

### కల్తీ వస్తువులతో సతమతమవుతున్న మధ్యతరగతి ప్రజలు

భూపాలపల్లి అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర ) నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న మధ్యతరగతి ప్రజలకు కల్తీ వస్తువుల సమస్య మరింత భారంగా మారుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన నిత్యావసర సరుకుల నాణ్యతను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మనం నిత్యం ప్రతిరోజు వాడే వంట నూనెలు, పప్పులు, కారం పొడి, పసుపు, పాలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతపై ప్రజల్లో ఆందోళన నెలకొంటోంది. నాణ్యమైన సరుకుల కోసం ఎక్కువ ధరలు చెల్లిస్తున్నప్పటికీ, కొనుగోలు చేసిన వస్తువులు నాణ్యమైనవేనా? కల్తీకి గురయ్యాయా? అనే అనుమానాలు వినియోగదారులను వేధిస్తున్నాయి.

రోజువారీ కూలీలు, చిరుద్యోగులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు తమ పరిమిత ఆదాయంతో కుటుంబ అవసరాలను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కల్తీ సరుకులు మార్కెట్‌లోకి వస్తే ఆర్థిక భారంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

అధికారుల తనిఖీలు ఎక్కడ?

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మరియు పట్టణ ప్రాంతంలో కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో నాణ్యత తనిఖీలు, నమూనాల సేకరణ, ప్రయోగశాల పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన అవసరం ఉంది. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, తనిఖీల వివరాలను ప్రజలకు వెల్లడించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వద్దు సంబంధిత ఆహార భద్రత, తూనికలు--కొలతల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నాణ్యత ప్రమాణాలను పాటించని సరుకుల విక్రయాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. నిత్యావసర సరుకుల నాణ్యతపై నిరంతర నిఘా ఉంచి, వినియోగదారులకు సురక్షితమైన ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 28:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పిలుపునిచ్చారు. నిజాంపేట్‌లోని కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు తమ కుటుంబ సభ్యులతో పాటు కాలనీలు, డివిజన్లలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో సమయం వృథా చేయకుండా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఓటు వేసిన పట్టభద్రులు సైతం తిరిగి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని పేర్కొంటూ, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలు, బీజేపీ విధానాలు, యువతకు ఇచ్చిన హామీల అమలులో జాప్యాన్ని ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న కూలీలకు 13కెవి వైర్లు తగిలి నలుగురు కూలీలకు తీవ్ర గాయాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో మిట్టపల్లి రాజబాబుకు ఇందిరమ్మ ఇల్లు ఇటీవల మంజూరయ్యింది. స్లాబ్ చుట్టూ పరదగోడ నిర్మిస్తుండగా ఇంటి పైన కూలీలు పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు స్టీల్ సలకా 13 కెవి హై టెన్షన్ వైర్లకు తగలడంతో దాబా పైన పనిచేస్తున్న నలుగురికి కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే గ్రామస్తులు స్పందించి వారిని హుస్నాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. వెంటనే డాక్టర్లు స్పందించిన చికిత్స అందించారు. ఇందులో వారి పరిస్థితి విషమం ఉన్నట్లు తెలుస్తోంది. తీవ్ర గాయాలపాలైన వారికి వివరాలు సంతోష్ రాధా రజిత, సిఎచ్ రాజు ఉన్నారు. పరిస్థితి విషమించడంతో నలుగురిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

# పి.ఆర్.టి.యు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఓం ప్రకాష్‌కు ఘన సన్మానం



తానూర్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి బి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓం ప్రకాష్ పి.ఆర్.టి.యు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ ఓం ప్రకాష్‌ను శాలువాతో సత్కరించి,

శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గైక్వాడ్ సాయినాథ్ మాట్లాడుతూ.. ఝరి బి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పి.ఆర్.టి.యు సంఘం రాష్ట్ర స్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఓం ప్రకాష్‌ను కోరారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తన వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలేఖ్య రెడ్డి, ఉపాధ్యాయులు ధీరజ్, రాజలింగు, నాగేందర్, రవీందర్, సాయి కృష్ణ, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ మోడల్ స్కూల్‌లో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్

బోథ్. అక్టోబరు 27(విజన్ ఆంధ్ర ): ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని స్థానిక టీజీ మోడల్ స్కూల్‌లో మంగళవారం 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా బాలల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కే సందీప్ ఆధ్వర్యంలో, బోథ్ పోలీసుల సమన్వయంతో ఈకార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కే సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో చట్టం సురక్షితమైన--అసురక్షితమైన స్పర్శలు వ్యక్తిగత హద్దులు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని, సహాయం అందేవరకు చెబుతూనే ఉండాలని సూచించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపి పంద్రం శంకర్, న్యాయవాదులు ఆదెపు హరీష్, కుమ్మరి విజయ్ కుమార్, పిసి లైలా అంబాజీ, ప్రిన్సిపాల్ అనురాధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలకపల్లి మండలంలో బైక్ మెకానిక్ అదృశ్యం



నాగర్ కర్నూల్ జిల్లా, (ఫోటో జర్నలిస్ట్) అక్టోబర్ 27, తెలకపల్లి మండల పరిధిలోని పర్వతపూర్ గ్రామానికి చెందిన బైక్ మెకానిక్,జరుపటి శేఖర్, కులం(వడ్డెర) అదృశ్యమైనట్లు ఆయన భార్య వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 7 ఏళ్ల క్రితం వివాహమైన వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత నెల 25న సాయంత్రం 4 గంటలకు పని ఉందని బయటకు వెళ్లిన ఆయన రాత్రికి కూడా తిరిగి రాకపోవడంతో, చుట్టుపక్కల అదేవిధంగా బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. 6 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు కలిగి, గులాబీ రంగు షర్ట్, యాష్ కలర్ ప్యాంట్ ధరించిన శేఖర్ ఆచూకీ కనిపెట్టాలని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి: దుండిగల్ తొలి చైర్‌పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ**

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలి**

**- సాయి బాలాజీ కాలనీలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలని దుండిగల్ పురపాలక తొలి చైర్‌పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని ఆమె సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్, బౌరంపేట్ డివిజన్ పరిధిలోని మల్లంపేట్ సాయి బాలాజీ కాలనీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ మాట్లాడుతూ, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కాలనీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు సరైన సమాచారం అందించి, అవసరమైన అవగాహన కల్పించాల్సిన



బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. కాలనీలవారీగా పట్టభద్రులను గుర్తించి, నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, మాదాస్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, బీఆర్ఎస్ సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్‌పేట్ రంగయ్య, మాజీ వార్డు సభ్యుడు బాలకృష్ణ, నాయకులు అశోక్, బీఆర్ఎస్వీ నాయకుడు కుంట్ల మనీష్‌తో పాటు కాలనీ సభ్యులు జైవీర్, భూపాల్, శ్రవణ్, రమేష్, సుంకన్న, లక్ష్మీనారాయణ, రాజేందర్ రెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..

**- అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రత్యేక చర్యలు!**

**- ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కూన శ్రీశైలం గౌడ్ చొరవ**

**- తాగునీరు, అంతర్గత సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలపై అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు**

**-మిగిలిన సమస్యలను ప్రభుత్వం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తాం: కూన**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునే అంశంపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. షాపూర్ నగర్‌లోని తన నివాసంలో మంగళవారం చింతల్, గాజులరామారం, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్ సర్కిళ్లకు చెందిన పలువురు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతిపత్రాలు సమర్పించి సమస్యలను వివరించారు.

అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చొరవ

ప్రజలు వివరించిన సమస్యలపై స్పందించిన కూన శ్రీశైలం గౌడ్, కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మిగిలిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు

ఇదిలా ఉండగా, హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు కావాలంటే ఓటరు నమోదు ఎంతో ముఖ్యమని తెలిపారు. అర్హులైన వారికి అవసరమైన సహకారం అందించేందుకు తన కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసేందుకు కూన శ్రీశైలం గౌడ్ చొరవ చూపడం ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - క్రీడా వేదికను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, అక్టోబర్ 27 :(విజన్ ఆంధ్ర )కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026-27 కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో ఎంపిక చేసిన క్రీడా వేదికను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు.

జాతీయ స్థాయిలో మొత్తం 20 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనుండగా, టేబుల్ టెన్నిస్ పోటీల నిర్వహణకు నిజామాబాద్ జిల్లాను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాక్లూర్ మండలం దాస్‌నగర్ సమీపంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్‌ను సందర్శించి, టేబుల్ టెన్నిస్ పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా వేదిక, ఇతర వసతులను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు.

దేశవ్యాప్తంగా సుమారు 150 మంది టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు



ఈ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాకు రానున్న నేపథ్యంలో, అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేయడం ఎంతో ప్రతిష్టాత్మకమైన విషయమని పేర్కొంటూ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.

క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలని, వారి భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దాదాపు ఐదు రోజుల పాటు పోటీలు కొనసాగనున్నందున, క్రీడాకారుల వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర సదుపాయాలను సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడం ద్వారా నిజామాబాద్ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం ఇంకనూ ఏవైనా సదుపాయాలు అవసరమైతే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జి డీఈఓ సాయాగౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పవన్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ యాదవ్, నవ్య భారతి స్కూల్ కరస్పాండెంట్ సంతోష్, లత, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# బీజేపీ గెలిచిందని ఆర్ వోబీపై నిర్లక్ష్యమా

## - అవసరమైతే అసెంబ్లీలో ధర్నా చేస్తా
## - మాధవ్ నగర్ ధర్నాలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజం



నిజామాబాద్ అక్టోబర్27:( విజన్ ఆంధ్ర) ఇందూరులో బీజేపీ గెలిచిందని మాధవ్ నగర్ ఆర్ఓబిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. నగర శివారులోని మాధవనగర్ ఆర్ వోబీ పనుల జాప్యంపై మంగళవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాను ఇక్కడకి ఎమ్మెల్యేగా కాదని, మీలో ఒకడిగా మీ బాధను పంచుకోవడానికి వచ్చానన్నారు.

ఈ మాధవ్ నగర్ గేటుతో నరకయాతన పడాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రోడ్డు మీదుగా అన్ని రకాల వాహనాలు సుమారు 4 నుంచి 5 వేల వరకు రాకపోకలు కొనసాగిస్తాయన్నారు. అలాగే ప్రతిరోజు 24 గంటల్లో 58 రైళ్ల రాకపోకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రతిసారి 15 నుంచి 20 నిమిషాల వరకు గేటు పడటం, భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు.

ప్రధానంగా ఈ సమస్యతో స్కూల్ పిల్లలు స్కూల్ కి లేట్... కూలీలు పనికి లేట్..రోగులు హాస్పిటల్ కి లేట్... ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగానికి లేట్... చివరికి శవాలు కూడా స్మశానానికి లేట్ గా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

ఎంపీ ధర్మపురి అరవింద్ ఆర్ వోబీ కొరకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కేంద్ర నిధులు మంజూరు చేయించారన్నారు. రైల్వే శాఖ తనవంతు పని పూర్తి చేసిందని, మరి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

మాధవ్ నగర్ ఆర్ఓబిపై ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని గత ఏడాది కలిస్తే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం ఇచ్చినట్లు గుర్తు చేశారు.కానీ ఇప్పటివరకు ఎందుకు పూర్తి కావడం లేదన్నారు. ఇది నిజామాబాద్ అర్బన్ ప్రజలను అవమానించడమేనని విమర్శించారు.

---

# రెజ్లింగ్‌లో బంగారు పతకం సాధించిన శివానికి రాజేశ్వరరావు అభినందనలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 28: రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో రెజ్లింగ్ 57 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించిన నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని నాడికుడి శివానిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా శివాని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శివానిని అభినందించిన రాజేశ్వరరావు, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి కూకట్‌పల్లితో పాటు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటి క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కొడిచర్ల వినోద్ కుమార్, ఖైతలాపూర్ డివిజన్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

# ఎల్ నినో నేపథ్యంలో ఆరుతడి పంటలనే సాగు చేయాలి

## - ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి
## - ఖరీఫ్ పంటను గట్టెక్కిస్తాం...రబీలో మాత్రం వరి వేస్తే కాపాడలేం
## - ఆరుతడి సాగుకు అన్నివిధాలుగా తోడ్పాటును అందిస్తాం
## - కొత్తగా బోరుబావులు తవ్విస్తే సీజ్ చేస్తామని స్పష్టీకరణ



నిజామాబాద్, అక్టోబర్ 27 :( విజన్ ఆంధ్ర ) ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులు రబీలో ఆరుతడి పంటలనే సాగు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా తదితర పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఒకవేళ వరి మినహా ఇతర పంటల సాగుకు చౌడు భూములు వంటి నేల రకాలు సహకరించకపోతే క్రాప్

వెల్లడించారు. సూపర్ ఎల్ నినో ప్రభావంతో ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రైతులకు కీలక సూచనలు చేశారు. వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పెసలు, మినుములు, శనగతో పాటు జొన్న, మొక్కజొన్న, కూరగాయలు వంటి పంటల సాగును చేపట్టడం ఎంతో శ్రేయస్కరమని రైతులను ప్రోత్సహించారు. బిందు సేద్యాన్ని వినియోగించుకొని ఆయిల్‌పామ్ తోటలు, కూరగాయలు తదితర పంటలను సాగు చేయడం ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోవచ్చని అన్నారు. ఆరుతడి పంటల సాగుకు ముందుకు వచ్చే రైతాంగానికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరఫున తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. మల్చింగ్, బిందు సేద్యం విధానాలకు రాయితీ వర్తించేలా ప్రణాళికలు రూపొందిస్తామని

కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం ప్రధాన జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను తాగునీటి అవసరాలకే వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయని, రానున్న రోజుల్లో సేద్యానికి కరెంటు సరఫరాకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, యాసంగిలో వరి సాగు చేసి ఇబ్బందుల్లో పడవద్దని జిల్లా పాలనాధికారి హితవు పలికారు. ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు సైతం రబీలో రైతులు ఆరుతడి పంటలే సాగు చేసేలా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సందర్భంగా ఆదర్శ రైతులు తమ అభిప్రాయాలను

## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసుల సైకిల్ ర్యాలీ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని హుస్నాబాద్ పట్టణంలో ఏసీపీ సదానందం ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎసిపి సదానందం మాట్లాడుతూ 1959లో చైనాతో జరిగిన యుద్ధం లో దేశం కోసం పోలీసులు సైన్యం ఎందరో అమరులయ్యారని వారి త్యాగాన్ని సాయిధ బలగాల అమరత్వాన్ని కీర్తిస్తూ గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా పోలీస్ ఓపెన్ హౌస్ సైకిల్ ర్యాలీ ఇలాంటి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అమరవీరులను స్మరించుకుందాం పోలీస్ త్యాగమూర్తులకు నివాళు లర్పిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీధర్ హుస్నాబాద్ అక్కన్నపేట ఎస్సైలు లక్ష్మారెడ్డి, ప్రశాంత్ వివిధ పాఠశాలల విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ లో పడి వృద్ధుడు మృతి

జన్నారం, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర) : కెనాల్ లో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలం లో చోటుచేసుకుంది. మంగళవారంరోజున జన్నా రం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రెండ్లగూడ గ్రామానికి చెంది న అల్లం రాజలింగు (70) ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుమారుడు అల్లం వెంకటరాజం తండ్రి జాడ కోసం వెతకడం ప్రారం భించారు .ఇంటికి సమీపంలోని రాం-24 రోడ్డు వద్ద గల కడెం కెనాల్ 13వ డిస్ట్రిబ్యూటరీ కల్వర్టు వద్ద కాలువ నీటిలో అపస్మారక స్థితిలో పడి ఉండటా న్ని గమనించిన ఆయన కాలువలోకి దిగి చూడగా కుడి చెవి వద్ద గాయమై రక్తస్రావమవుతూ కనిపిం చడని బయటకు తీసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఉదయం వాకింగ్ కు వెళ్లి కల్వర్టుపై కూర్చున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి కాలువలో పడి, గాయమై నీట మునిగి మర ణించినట్లు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన సర్పంచ్!

### - తాటిగూడ మోడల్ స్కూల్లో సీఎం అల్పాహార పథకం తనిఖీ

బెల్లంపల్లి అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకం తీరును తాటిగూడ గ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ పరిశీలించారు. కాసిపేట మండలం తాటిగూడలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఆయన.. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అల్పాహారాన్ని స్వయంగా రుచి చూసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉదయం ఆకలితో ఇబ్బందులు పడకుండా, చదువుపై ఏకాగ్రత పెంచుకునేందుకు అల్పాహార పథకం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన అల్పాహారం అందించేలా పాఠశాల సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి



గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగ రమాదేవి, వంట సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్

### - పోలీస్‌స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ కె. శ్రీనివాసరావు

బెల్లంపల్లి అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర ): పోలీసుల విధులు, బాధ్యతలు, పోలీస్‌స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సీఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరును వివరించారు.

#### పోలీసుల విధులపై అవగాహన

పాఠశాల విద్యార్థులు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి అక్కడి విధుల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించారు. రిసెప్షన్ డెస్క్, మహిళా సహాయ కేంద్రం, కేసుల నమోదు ప్రక్రియ, లాకప్ గదుల గురించి పోలీసు అధికారులు వివరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతలో పోలీసులు పోషించే పాత్రను తెలియజేశారు.

#### మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం

మహిళలు, బాలబాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన మహిళా సహాయ కేంద్రం సేవలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఉపయోగించే పోలీసు పరికరాలు, కమ్యూనికేషన్ సాధనాలు, ఆయుధాలను పరిచయం చేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.



#### అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

దేశ రక్షణ, ప్రజా భద్రత కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని అధికారులు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై గౌరవం పెంపొందించుకొని, క్రమశిక్షణతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పోలీసుల విధులపై ప్రత్యక్ష అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు పోలీసు వ్యవస్థపై నమ్మకం, గౌరవాన్ని పెంపొందిస్తాయని సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు.

కార్యక్రమంలో ఎస్ఐ డి. రామకృష్ణ, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఆల్ఫోర్స్ హుస్నాబాద్ విద్యార్థుల ఎంపిక

### - 400 మీటర్ల పరుగులో రజతం.. 100 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్యం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసే దిశగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు అందిస్తున్న ప్రోత్సాహం మరోసారి సత్ఫలితాలను సాధించింది. ఈ సందర్బంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆల్ఫోర్స్ హైస్కూల్ చెందిన 8వ తరగతి విద్యార్థులు ఓ. విగ్నేష్ మరియు విష్ణు వర్ధన్ క్రీడా రంగంలో ప్రతిభను చాటుతూ సిద్దిపేట జిల్లా స్థాయి ఎస్ జిఎఫ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 400 మీటర్ల పరుగుపందెంలో విగ్నేష్ ఓ. రజత పతకం సాధించగా, 100 మీటర్ల హర్డిల్స్ రేసులో విష్ణు వర్ధన్ కాంస్య పతకం సాధించి ఆల్ఫోర్స్ హుస్నాబాద్ పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. విద్యార్థుల ఈ విజయంపై ఆల్ఫోర్స్ విద్యాసంస్థల గౌరవనీయ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ,విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులలోని



ప్రతిభను గుర్తించి, వారికి సరైన వేదిక, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు. ప్రతిభకు పట్టుదల తోడైతే విజయానికి హద్దులు ఉండవు అనే స్ఫూర్తిదాయక దృక్పథంతో ఆల్ఫోర్స్ సంస్థ విద్యార్థులను విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించేలా నిరంతరం ప్రోత్సహిస్తోందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. విగ్నేష్, విష్ణు వర్ధన్‌ల విజయాన్ని అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, క్రీడా విభాగం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ఫోర్స్ హుస్నాబాద్ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నిరంతర ప్రోత్సాహం కలగలిసి ఈ విజయాన్ని సాధించాయని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. అల్ ఫోర్స్ హైస్కూల్ విద్యార్థులు హుస్నాబాద్ విద్యలో నాణ్యత.. క్రీడల్లో ప్రతిభ.. ప్రతి అడుగులో విజయమే లక్ష్యంలో ముందున్నారు.

# కలప డిపోలో నేడు టేకు, నాన్ టేకు బహిరంగ వేలంపాట



జన్నారం, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలకేంద్రంలోని ప్రభుత్వ కలప డిపోలో బుధ వారం రోజున టేకు, నాన్ టెక్ బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపా రు. మంగళవారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ అటవీశాఖ ఆధ్వర్యంలో టేకు, టేకు యేతర గిరి కలప లాట్ల బహిరంగ వేలం పాట వుం టుందని ఈ వేలం పాట ద్వారా మన ప్రాంతానికి చెందిన టేకు కలపను తక్కువ ధరకే కొనుగోలు చే సుకునే అవకాశం ఉ oటుందన్నారు. గృహ నిర్మాణ పనులు, ఫర్నిచర్ తయారీ, కలప ఆధారిత పరిశ్ర మలు, ఇతర అవసరాల కోసం నాణ్యమైన కలప కొనుగోలు చేసే వ్యాపారులు, ప్రజలు ఇట్టి అవకా శాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# పానిపట్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన కాటారం మార్కెట్ కమిటీ బృందం

## రైతులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, మార్కెట్ నిర్వహణపై అధ్యయనం

కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ టూర్‌లో భాగంగా హర్యానా రాష్ట్రంలోని పానిపట్ మోడల్ వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య తెలిపారు. ఏటా సుమారు రూ.8 కోట్ల ఆదాయం ఆర్జిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న పానిపట్ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక వసతులు, ధాన్యం సేకరణ, బస్తాల నిల్వ, గోదాముల్లో ధాన్యాన్ని భద్రపరిచే విధానాలను అక్కడి అధికారులు వివరించగా, కాటారం మార్కెట్ కమిటీ బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేసింది. పానిపట్ ప్రాంతంలో బాస్మతి, దొడ్డ రకం, సన్న రకం వరి సాగుతోపాటు గోధుమలు, కందులు తదితర ఆరుతడి పంటలను సాగు చేస్తూ రైతులు లాభాలు పొందుతున్న తీరును బృందం తెలుసుకుంది. సుమారు 104 ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతున్న పానిపట్ మార్కెట్‌లో పండ్లు, కూరగాయలు, ఉన్ని తదితర ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, రైతులకు ప్రయోజనం చేకూరేలా



మార్కెట్ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తిరుమల సమ్మయ్య పేర్కొన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన పానిపట్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ నిర్వహణ విధానాలు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆదాయ వనరులు, నిల్వ సదుపాయాలను పరిశీలించడం ద్వారా కాటారం మార్కెట్ అభివృద్ధికి ఉపయోగపడే అంశాలను తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ స్టడీ టూర్‌లో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పిల్లమరి రమేష్, రామగుండం శ్రీనివాస్, గోమాస సదవలి, ఎండీ ఇర్షాద్, సంతోష్‌తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భిక్కనూర్ గ్రామసభలో సమస్యలపై ప్రశ్నించిన యువత

## -550 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
## -ప్రైవేట్ విద్యాసంస్థకు పన్నుల విధింపుపై రగడ
## -పాఠశాల ఎన్.ఓ.సి రద్దు చేయాలని యువత డిమాండ్



భిక్కనూర్ అక్టోబర్ 27 ( విజన్ ఆంధ్ర ): గ్రామ ప్రజల సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషించాల్సిన భిక్కనూర్ గ్రామసభలో పలు అంశాలు తీవ్రచర్చకు దారితీశాయి.రైతుల రిజిస్ట్రేషన్ సమస్య నుంచి వార్డు సభ్యుడితో పాలకవర్గానికి ఉన్న విభేదాలు,ప్రైవేట్ విద్యాసంస్థకు వీక్లీ మార్కెట్ స్థలంకు సంబంధించిన పన్ను విధింపు, గ్రామ అభివృద్ధి పనుల వరకు అనేక అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ప్రజలు తమ సమస్యలను ఒక్కసారిగా ప్రస్తావించడంతో సభలో గందరగోళం నెలకొంది. అయితే ఈగ్రామసభ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారంపై పాలకవర్గం దృష్టి సారించాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది.

దాదాపు 550 రైతులు ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోలేదు

గ్రామసభలో వ్యవసాయానికి సంబంధించిన అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.వ్యవసాయ అధికారి రాజేష్ వెల్లడించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుమారు 550 మంది రైతులు ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోలేదని తెలిపారు. వారు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోకపోతే రైతుబంధు ప్రయోజనాలు,యూరియా సరఫరా విషయంలో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారి వివరించినట్లు సమాచారం. రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియపై స్పష్టత కల్పించాల్సిన అవసరం ఉంది. వందలాది మంది రైతులు ఇంకా నమోదు కాకపోవడానికి కారణాలేమిటి? వారికి అవసరమైన సమాచారం అందిందా? సాంకేతిక సమస్యలు పత్రాల కొరత లేదా ఇతర కారణాల వల్ల ప్రక్రియ నిలిచిపోయిందా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలి.

కేవలం సమస్యను వెల్లడించడంతో సరిపెట్టకుండా రిజిస్ట్రేషన్ కాని రైతులను గుర్తించి ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రతి రైతుకు సహాయం అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రైతులకు నష్టం జరగకుండా సంబంధిత అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలి.

-14వ వార్డు సభ్యుడిపై తీవ్ర అసంతృప్తి

గ్రామసభలో రాజకీయంగా పరిపాలనాపరంగా చర్చకు వచ్చిన మరో అంశం 14వ వార్డు సభ్యుడి వ్యవహారం. ఆయన సహకరించకపోవడం వల్ల పాలకవర్గం వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలకు 14వ వార్డు సభ్యుడు సహకరించడం లేదని సర్పంచ్ పేర్కొన్నట్లు సమాచారం. ఆయనతో సమన్వయం లేకపోవడం వల్ల తాము ఎదుర్కొన్న ఇబ్బందులను వివరిస్తూ సర్పంచ్ ఒక సందర్భంలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు అంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులందరి బాధ్యత గ్రామ సమస్యలను పరిష్కరించడమే. విభేదాలను పక్కనపెట్టి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడం అవసరం. ఈ వివాదంపై పాలకవర్గం సంబంధిత వార్డు సభ్యుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏదైనా చర్యలు ఉంటాయా? అన్నది వేచి చూడాలి. ప్రైవేట్ విద్యాసంస్థకు పన్నుల విధింపుపై రగడ

గ్రామంలో కొనసాగుతున్న ఒక ప్రైవేట్ విద్యాసంస్థకు మార్కెట్ స్థల వినియోగానికి సంబంధించి అతి తక్కువ మొత్తంలో పన్నులు విధించారనే అంశం గ్రామసభలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో పన్నుల విధింపుపై ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేసారు.

ప్రజలకు సంబంధించిన మార్కెట్ స్థలాన్ని ఒక విద్యాసంస్థ వినియోగిస్తుంటే దానికి సంబంధించిన పన్నులు, అద్దె లేదా ఇతర రుసుములు ఏ ప్రాతిపదికన నిర్ణయించారనే ప్రశ్నలు తలెత్తాయి. ఇతరులకు వర్తించే నిబంధనలు ఒక విద్యాసంస్థకు కూడా సమానంగా వర్తిస్తున్నాయా? గ్రామపంచాయతీ ఆదాయానికి నష్టం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశాలపై స్పష్టత అవసరమని ప్రజలు కోరారు. ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కొందరు ప్రజలు, రైతులు ఇకముందు సంబంధిత పన్నులు చెల్లించబోమని మార్కెట్ టై బజార్ వేలాన్ని రద్దు చేయాలని కోరారు. అయితే విద్యార్థుల భవిష్యత్తు ఒకవైపు, గ్రామ ప్రజల హక్కులు మరియు పంచాయతీ ఆదాయం మరోవైపు ఉన్నాయి. ఈ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలి. విద్యాసంస్థకు అనుమతులు స్థల వినియోగ నిబంధనలు, పన్నుల విధింపు, వేలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజల అభ్యంతరాలకు ఆధారాలతో సమాధానాలు ఇవ్వాలి. రెండు నెలల్లో చర్యలు తీసుకుంటామన్న హామీ అమలవుతుందా? సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. సమస్యలు చెప్పేందుకు మైక్ కూడా అందుబాటులో లేదా? గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను పెద్ద సంఖ్యలో ప్రస్తావించడంతో సభ గందరగోళంగా మారింది. ప్రజలందరూ ఒకేసారి మాట్లాడేందుకు ప్రయత్నించడం మైక్ అందుబాటులో లేకపోవడం వల్ల సమావేశం రసాభాసగా మారింది. గ్రామసభ అంటే కేవలం సమావేశం నిర్వహించడం హాజరు నమోదు చేయడం మాత్రమే కాదు. ప్రజలు తమ సమస్యలను క్రమబద్ధంగా వివరించేందుకు, అధికారులు వాటిని నమోదు చేసేందుకు ప్రతి అంశంపై సమాధానం పొందేందుకు అవకాశం కల్పించాలి.

మైక్ వంటి కనీస సదుపాయం లేకపోవడం వల్ల ప్రజల అభిప్రాయాలు స్పష్టంగా వినిపించకపోతే సమావేశం ఉద్దేశమే దెబ్బతింటుంది. ముందుగా సమస్యలను స్వీకరించడం, వాటిని అంశాలవారీగా విభజించడం, సంబంధిత అధికారులతో సమాధానాలు ఇప్పించడం వంటి ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

గ్రామంలో ప్రజలకు ఎన్నో సమస్యలు ఉన్నాయని ఈ సమావేశం ద్వారా పాలకవర్గానికి స్పష్టమైందని చెప్పవచ్చు. అయితే ఈ సమస్యలు బయటపడటం మొదటి అడుగు మాత్రమే. వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి, అమలు చేయడమే అసలైన బాధ్యత.

ప్రధాన సమస్యలు చర్చకు రాకపోవడంపై ప్రశ్నలు..

గ్రామంలో ప్రజలను ప్రభావితం చేస్తున్న కొన్ని కీలక అంశాలు గ్రామసభలో ప్రధాన చర్చకు రాకపోవడం గమనార్హంగా మారింది. ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలింపు విషయం చర్చకు రాకపోవడం భిక్కనూర్‌లో ఏర్పాటు చేయాల్సిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని మార్చే అంశంపై గతంలో చర్చలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. పాఠశాల ఎక్కడ ఏర్పాటు చేయాలి? తరలింపు ప్రతిపాదనకు కారణాలేమిటి? విద్యార్థులకు, గ్రామానికి కలిగే ప్రయోజనాలు ఏమిటి? అనే అంశాలపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట ప్రణాళిక అవసరం..

భిక్కనూర్ గ్రామసభ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చింది. రైతుల రిజిస్ట్రేషన్, వార్డు స్థాయి విభేదాలు, మార్కెట్ స్థల వినియోగం, పన్నుల విధింపు వంటి అంశాలు తక్షణ పరిష్కారాన్ని కోరుతుండగా, ఇంటిగ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ పాఠశాల భవనం, పరిశ్రమల కాలుష్యం, సీఎస్ఆర్ నిధుల వినియోగం వంటి అంశాలకు సమగ్ర కార్యాచరణ అవసరం. ప్రజల సమస్యలు వినడం పాలకవర్గం బాధ్యత అయితే, వాటిని పరిష్కరించడం దాని అసలైన పరీక్ష. భిక్కనూర్ గ్రామసభలో వ్యక్తమైన ఆవేదనను పాలకవర్గం ఎంతవరకు కార్యాచరణగా మారు స్తుంది? రెండు నెలల్లో ఇచ్చిన హామీ ఏమవుతుంది? గ్రామం లోని ప్రధాన సమస్యలపై తదుపరి చర్యలు ఎప్పుడు ప్రారంభమ వుతాయి? అన్న ప్రశ్నలకు రాబోయే రోజుల్లో సమాధానం లభించాల్సి ఉంది.




# అంతర్జాతీయ సదస్సులో జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులకు స్వర్ణ పురస్కారం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 28:జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన జియోఇన్ఫర్మాటిక్స్ బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు శివకుమార్ ఇందూరి, ఎం. అఖిల్ కుమార్ స్వర్ణ (ప్రథమ) బహుమతిని సాధించారు.న్యూఢిల్లీలో అక్టోబర్ 12 నుంచి 16 వరకు నిర్వహించిన 47వ ఆసియన్ కాన్ఫరెన్స్ ఆన్ రిమోట్ సెన్సింగ్--2026 (ఏసీఆర్ఎస్--2026)లో భాగంగా జరిగిన ఇస్రో-ఎక్స్-జూలీ ఇన్నోవేషన్ పోటీలో విద్యార్థులు రూపొందించిన 'కూల్ సిటీ ఏఐ' ప్రాజెక్టుకు మొదటి బహుమతి లభించింది. పట్టణాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పర్యవేక్షించి, తగ్గించే లక్ష్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు అవార్డుతో పాటు రూ.25 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ డాక్టర్ ఎ. దామోదరం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. జయలక్ష్మి విద్యార్థులను అభినందించారు. పరిశోధన, సాంకేతిక రంగాల్లో మరిన్ని విజయాలు సాధించి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ హెడ్ డాక్టర్ వి. హిమబిందు, ప్రాజెక్ట్ గైడ్ డాక్టర్ టి. విజయలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ కె. వంశీకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

ముథోల్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర) : ప్రజల ప్రాణరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ముథోల్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ పి. సాయికిరణ్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరవీరుల సేవలు ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో సుమారు 60 మంది ద్విచక్ర వాహనాలతో పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలకు గుర్తుచేయడంతో పాటు పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముథోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర సీఐ దీపక్, ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, లోకేశ్వరం ఎస్సై ప్రదీప్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీసు సిబ్బంది, ముథోల్ సర్పంచ్ ఆయా గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులుస్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూల పంపిణీ

**- షూల పంపిణీ అల్పాహారం లాంటి పథకాలు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతాయి**

**- గాంధీనగర్ సర్పంచ్ పోలు సంపత్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గాంధీనగర్ సర్పంచ్ పోలు సంపత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలు సంపత్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు మన గ్రామ భవిష్యత్తు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు షూల పంపిణీ,అల్పా పంపిణీ పథకం వంటి కార్యక్రమాలు వారి అభ్యున్నతికి తోడ్పడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రతి



విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామంలో విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భీమినిలో ఉచిత వైద్య శిబిరం

**- 127 మందికి కంటి పరీక్షలు.. 27 మందికి శస్త్రచికిత్సలు**

**- అభినందించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి అక్టోబర్ 27 విజన్ ఆంధ్ర) : పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో భీమిని మండల కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు, వైద్య శిబిరం నిర్వహించారు. సమితి అధ్యక్షుడు పోతురాజుల లక్ష్మణ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ శిబిరంలో కాగజ్‌నగర్‌లోని కిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, కాగజ్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కొత్తపల్లి అనితతో పాటు టెక్నీషియన్లు దత్తా గౌడ్, ఎండీ గౌస్, భాను ప్రకాష్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు కూడా చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడం అభినందనీయమన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. శిబిరాన్ని నిర్వహించిన శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు పోతురాజుల లక్ష్మణ్‌ను అభినందించారు. 27




మందికి కంటి శస్త్రచికిత్సలు

శిబిరంలో మొత్తం 127 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 27 మందికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించినట్లు పోతురాజుల లక్ష్మణ్ తెలిపారు. వీరికి బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కట్కూరి సత్యనారాయణ, కజ్జం రమేష్, భీమిని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నిరంజన్ గుప్తా, భీమిని సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పోతురాజుల రాజయ్య, బలగం సంతోష్, సుదర్శన్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ గౌడ్, రమేష్, భానేష్, ప్రదీప్, లక్ష్మీనారాయణ, యాదగిరి, దినేష్, ప్రవీణ్, తానేష్, అక్షయ్, చరణ్, కుసుమ సతీష్, ఆకుల రాజేశం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై విజయలక్ష్మికి వినతి

**-జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వైస్ చైర్‌పర్సన్‌తో భేటీ**

**- సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేసిన లయన్ అన్నెం కోటిరెడ్డి**

**-పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో భాగంగా లయన్ అన్నెం కోటిరెడ్డి మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంబంధిత సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన

లయన్ అన్నెం కోటిరెడ్డి అందజేసిన వినతిపత్రంపై గద్వాల విజయలక్ష్మి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సంబంధిత అంశాలను పరిశీలించి, కొద్ది రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ వినతిపత్రం




అందజేసినట్లు సమాచారం. ఈ భేటీలో చేకూరి హనుమంత రాయుడు, లయన్ అన్నెం కోటిరెడ్డి పాల్గొన్నారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చొరవ చూపడం ద్వారా ప్రజలకు ఉపశమనం కల్పించవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ అభినందనీయం

**- 1వ వార్డు కౌన్సిలర్ కప్ప మమత పోచయ్య**

గజ్వేల్, 27 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు క్యాసారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూలు (బూట్లు) పంపిణీ చేయడం అభినందనీయమని 1వ వార్డు కౌన్సిలర్ కప్ప మమత పోచయ్య అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ కప్ప మమత పోచయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం, వారిని విద్యాపరంగా ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎం), ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా కప్ప మమత పోచయ్య ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి అవసరాలను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

**- ఎంపీడీఓ మహబూబ్ అలీ**

కుకునూరుపల్లి, అక్టోబర్ 27, విజన్ ఆంధ్ర: మండలంలోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ అలీ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కుకునూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, మంగోల్‌లో బతుకమ్మ మెట్లు నిర్మించాలని కోరినట్లు, సబ్ సెంటర్‌ను ప్రాథమిక పశువైద్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయడం, ముద్దాపూర్--కొడకండ్ల రహదారి సమస్యను పరిష్కరించడం, కుకునూరుపల్లిలో సబ్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయించడం వంటి అంశాలను తమ దృష్టికి వచ్చినట్లు



ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సిడిపివో రమాదేవి, సర్పంచ్ లు భద్రప్ప, తూం శ్రీకాంత్ రెడ్డి, మల్లం కనకవ్వ, కన్నమైన సంపత్, రమేష్ గౌడ్, భాస్కర్, కర్ణాకర్, చిక్కుడు శిల్ప, పిట్ల మంజుల, బచ్చలి శ్రీలత , తదితరులు పాల్గొన్నారు.

# బాలల పరిరక్షణకు దేశవ్యాప్త ప్రచారం

**- జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలు**

**జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల్లో జడ్జి శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి**

భూపాలపల్లి అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర ) జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీచే ప్రారంభించబడిన సురక్షిత్ బచ్‌పన్ అభియాన్, పిల్లలను రక్షించడానికి ఉద్దేశించిన దేశవ్యాప్త ప్రచారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు జరిగాయి.గణపురం మండలం లోని మహాత్మ జ్యోతిరావు పూలే బి సి గురుకుల పాఠశాలలో సమావేశం నిర్వహించారు.అతిదిగ పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి మాట్లాడుతూ దేశ బంగారు భవిష్యత్తు నేటి బాలల పరిరక్షణతో సాధ్యమన్నారు.పోక్సో నేరాల నివారణ, సైబర్ మోసాల నుండి పిల్లల్ని కాపాడుకోవడం మన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయినుండి అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ ను జాగ్రత్తగా వాడటం అలవాటు చేసుకోవాలి అని



పేర్కొన్నారు. చెల్పూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మరో కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల మాట్లాడుతూ ప్రతి బిడ్డ బాల్యం మనందరి బాధ్యత అని అన్నారు. చాలా మంది పిల్లలకు తమ హక్కులు తెలియవు, సహాయం ఎలా పొందాలో తెలియదు. దీన్ని మార్చడమే ఈ ప్రచారం లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటస్వామి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సూపరింటెండెంట్ రఘురాం, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, గోపాల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంపీ, ఎమ్మెల్యేల భిక్షాటన

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే బ్రిడ్జిలను నిర్లక్ష్యం చేస్తుంది.**

**- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన ఎంపీ అరవింద్, శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి.**

**మాధవ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద ఇందూర్ బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష.**

నిజామాబాద్ అక్టోబర్ 27:( విజన్ ఆంధ్ర ): రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందూర్ బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష చేపట్టారు. ఇందుకోసం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి లతోపాటు బీజేపీ నాయకులు భిక్షాటన చేశారు. మాధవ నగర్ రైల్వే బ్రిడ్జికి నిధులు మంజూరు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని బీజేపీ నేతలు ఆరోపించారు. తెలంగాణలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయాలని మంగళవారం మాధవ నగర్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్ష శిబిరానికి బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం కొడంగల్ కు ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలోని నిధులన్నీ కొడంగల్ కే తరలిస్తూ మున్సిపాలిటీ గా వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. పొరపరపరాలలో జరిగిన క్రమాల వల్లే రాష్ట్రంలో బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర తెలంగాణకు అభివృద్ధి విషయంలో వివక్షత కనబరుస్తున్నారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, విద్యార్థులకు విద్యార్థినులకు స్కూటీలు ఎక్కడ ఇచ్చారని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఎందుకు విచారణ జరిపించడం లేదని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కెసిఆర్ తో చీకటి ఒప్పందం వల్లే అవినీతి అక్రమాలను బయట పెట్టడం లేదని విమర్శించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే బ్రిడ్జిలపై పూర్తి నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఎంపీ అరవింద్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమిషన్ల భయానికి కాంట్రాక్టర్లు పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో మా నాన్న అడిగితేనే కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, ఇప్పుడు రేవంత్ రెడ్డి రమ్మంటే వెళ్తానా అంటూ ఎంపీ అరవింద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. రైల్వే నిధుల కోసం నేను ధర్నా ప్రకటిస్తే కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రిని కలిశారని, కానీ దానివల్ల ఒరిగిందేమీ లేదన్నారు. కౌన్సిలర్ గా కూడా గెలవలేని మహేష్ కుమార్ గౌడ్ ను పార్టీ అధ్యక్షునిగా ఎందుకు చేశారో అర్థం కావడం లేదన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రైల్వే బ్రిడ్జి పనులకు రాష్ట్ర వాటాగా వచ్చే నిధులను ఇప్పించాలని ఎంపీ అరవింద్ కోరారు. జిల్లా కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే మాధవ నగర్ రైల్వే బ్రిడ్జి కోసం 9 కోట్ల రూపాయల



ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్యేలు రైల్వే బ్రిడ్జి వద్ద బిక్షాటన చేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, స్రవంతి రెడ్డి, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, భరత్ రెడ్డి, బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, భారీగా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కళాకారుల ఆటపాటలతో దీక్ష శిబిరం కొనసాగింది. నిరసన దీక్ష సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తు పర్యవేక్షణ కొనసాగింది.

# ఆర్టీఐ జిల్లా కమిటీలో గొల్కొండ రాజుకు కీలక స్థానం!

## - ఉత్తర్వులు జారీ చేసి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు

ములుగు: మల్లంపల్లి:అక్టోబర్ 27:(విజన్ ఆంధ్ర) సమాచార హక్కు చట్టం పరిరక్షణలో గొల్కొండ రాజుకు కీలక బాధ్యత లభించింది! ములుగు జిల్లాలో సమాచార హక్కు చట్టం--2005 అమలును మరింత పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో ఆర్టీఐ కార్యకర్త గొల్కొండ రాజుకు సభ్యుడిగా స్థానం కల్పించారు. జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు అక్టోబర్ 24న జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆయన పేరును సభ్యుడిగా పేర్కొన్నారు. ఈ నియామకం జిల్లాలో ఆర్టీఐ చట్టం అమలు, పరిరక్షణకు సంబంధించిన అంశాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రజల సమాచార హక్కు పరిరక్షణకు బాధ్యత

సమాచార హక్కు చట్టం ప్రజలకు కల్పించిన హక్కులను పరిరక్షించడం, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతను పెంపొందించడం, చట్టం అమలు తీరును పర్యవేక్షించడం లక్ష్యంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గొల్కొండ రాజుకు సభ్యుడిగా అవకాశం కల్పించడం ద్వారా ఆర్టీఐ కార్యకర్తల భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు.

కలెక్టర్ ఉత్తర్వులతో నియామకం

ప్రొసీడింగ్స్ నంబర్ డీ3/785/2026 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లా రెవెన్యూ అధికారి వి. రవికుమార్ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ములుగు జిల్లా అధ్యక్షుడు పి. ముఖేష్‌తో పాటు ఆర్టీఐ కార్యకర్త గొల్కొండ రాజును సభ్యులుగా నియమించారు.

మూడు నెలలకోసారి సమీక్ష.. అమలుపై పర్యవేక్షణ

జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు తీరును సమీక్షించేందుకు ప్రతి మూడు నెలలకోసారి సమావేశాలు నిర్వహించనున్నారు. సమావేశాల్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరుపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది. సమాచార హక్కు చట్టం ప్రజలకు అందించే ప్రయోజనాలను మరింత విస్తృతం చేయడం, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను ప్రోత్సహించడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యాలు. జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యుడిగా గొల్కొండ రాజుకు బాధ్యత లభించడంతో, సమాచార హక్కు చట్టం పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాల్లో ఆయన పాత్రకు ప్రాధాన్యత ఏర్పడింది.

# లోకారి కేలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## - సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు..

## పాల్గొన్న సర్పంచ్ పుష్పలత, సీడీపీవో శారద



గాదిగూడ,అక్టోబర్ 27(విజన్ ఆంధ్ర ):మండల కేంద్ర పరిధిలోని లోకారి కే గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంగళవారం గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సామూహికంగా వేడుకల్లో పాల్గొనడం ద్వారా మహిళల్లో ఐకమత్యం,సాంస్కృతిక చైతన్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకారి కే సర్పంచ్ మండాడి పుష్పలత జాకు,సీడీపీవో ఎం. శారద,అనిల్,అంగన్‌వాడీ టీచర్లు జాదవ్ సుభద్ర,సునీత, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పప్పు లారీ బోల్తా..

## - డ్రైవర్‌కు స్వల్పగాయాలు

## జాతీయ రహదారిపై నిర్మాణ పనుల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డైవర్షన్ వద్ద ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి.



నిజామాబాద్ అక్టోబర్27:( విజన్ ఆంధ్ర) : జాతీయ రహదారిపై నిర్మాణ పనుల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డైవర్షన్ వద్ద ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇందల్వాయి మండలం చంద్రాయన్ పల్లి శివారులో మంగళవారం ఉదయం కందిపప్పు లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది.

తప్పిన పెనుప్రమాదం..

లారీబోల్తా పడిన ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. మహబూబ్‌నగర్ నుంచి నాగ్?పూర్?కు వైపు వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై బోల్తాపడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లారీరోడ్డుపై పడిపోవడంతో సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టారు. సుమారు 2గంటల పాటు శ్రమించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

జాతీయ రహదారి పనుల్లో భాగంగా అకస్మాత్తుగా డైవర్షన్ ఏర్పాటు చేయడం వల్లే ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులకు ముందస్తు సూచనలు, తగిన హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు సమర్థంగా లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతోందని ఆరోపిస్తున్నారు. వరుస ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డైవర్షన్ వద్ద అవసరమైన భద్రతాచర్యలు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అత్యాధునిక శస్త్రచికిత్సతో రోగికి ఉపశమనం

## - చేతులు, కాళ్లలో తిమ్మిరిని నిర్లక్ష్యం చేయొద్దు

## - డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలో విజయవంతమైన శస్త్రచికిత్స

## - సకాలంలో వైద్య చికిత్సతో శాశ్వత వైకల్య ముప్పును తగ్గించవచ్చు

ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర ): చేతులు, కాళ్లలో తిమ్మిరి, చేతి పట్టు తగ్గడం, నడవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని వైద్యులు సూచిస్తున్నారు. మెడ భాగంలోని వెన్నుపాముపై ఒత్తిడి కారణంగా రోజువారీ పనులు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 36 ఏళ్ల వ్యక్తికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక శస్త్రచికిత్స నిర్వహించి ఉపశమనం కల్పించారు. హైదరాబాద్‌లోని జిల్లెల్‌గూడకు చెందిన బడుకల రాము రెండు చేతులు, రెండు కాళ్లలో తిమ్మిరితో పాటు చొక్కా గుండీలు పెట్టుకోవడం, ముఖం కడుక్కోవడం, వస్తువులను పట్టుకోవడం, నడవడం వంటి సాధారణ పనులు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఆసుపత్రిని సంప్రదించగా, వైద్యులు నిర్వహించిన ఎం.ఆర్.ఐ పరీక్షల్లో మెడ వెన్నెముకలో డిస్క్ ఉబ్బడం, స్పైనల్ కెనాల్ సన్నబడటం, వెన్నుపాముపై ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారు. వెన్నుపాము కణజాలంలో మార్పులను సూచించే ఫోకల్ మైలోమలేసియా కూడా ఉన్నట్లు నిర్ధారించారు.

సీ3 నుంచి సీ6 వరకు శస్త్రచికిత్స

ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల రోగిని పరీక్షించి శస్త్రచికిత్సకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా సీ3 నుంచి సీ6 వరకు సర్వైకల్ లామినెక్టమీ నిర్వహించి వెన్నుపాముపై ఉన్న ఒత్తిడిని తొలగించారు. మెడ వెన్నెముకకు స్థిరత్వం కల్పించేందుకు టైటానియం స్క్రూలు, రాడ్లతో ఫిక్సేషన్ చేయడంతో పాటు బోన్ గ్రాఫ్ట్ ప్లేస్‌మెంట్ నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలో డా. అశ్విని అనస్థీషియా సేవలు అందించారు.

శస్త్రచికిత్స అనంతరం మెరుగుపడిన ఆరోగ్యం

శస్త్రచికిత్స అనంతరం రోగిని ఐసీయూలో పర్యవేక్షిస్తూ ఫిజియోథెరపీ అందించారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో వార్డుకు తరలించారు. శస్త్రచికిత్స తర్వాత తిమ్మిరి లక్షణాలు గణనీయంగా తగ్గాయని రోగి తెలిపారు. గాయం ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు వెన్నెముక అమరిక సక్రమంగా ఉన్నట్లు ఎక్స్‌రే పరీక్షల్లో వెల్లడైంది. దీంతో వైద్యుల సూచనల మేరకు రోగిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.

లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి

ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ బొట్ల మాట్లాడుతూ.....చేతులు, కాళ్లలో తిమ్మిరి, చేతి పట్టు తగ్గడం, నడవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో వ్యాధిని గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా వెన్నుపాముకు మరింత నష్టం కలగకుండా చూడటంతో పాటు శాశ్వత వైకల్యం ముప్పును తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం అధిక బరువులు ఎత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు ఫిజియోథెరపీ చేయించుకోవడంతో పాటు నిర్ణీత సమయాల్లో వైద్య పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. ఈ చికిత్సలో న్యూరోసర్జరీ, అనస్తీషియా, ఫిజియోథెరపీ విభాగాల బృందాలు సమన్వయంతో పనిచేసినట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

ఈ కార్యక్రమంలో వాసుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు!

**తాండూర్ మండల బీసీ హక్కుల సాధన సమితి కమిటీ ఎన్నిక.. అధ్యక్షుడిగా ముత్తే శంకర్**

**జనగణనలో కులగణన చేపట్టాలి.. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి: వనం సత్యనారాయణ**




బెల్లంపల్లి , అక్టోబర్ 27 విజన్ ఆంధ్ర బీసీలకు జనాభా దామాషా ప్రకారం హక్కులు, రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వనం సత్యనారాయణ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని కోరారు. మంగళవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో కామ్రేడ్ పట్టి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వనం సత్యనారాయణ మాట్లాడుతూ.. బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కులగణన ద్వారా బీసీల వాస్తవ జనాభా లెక్కలు వెల్లడించి, ఆ మేరకు రాజకీయ ప్రాతినిధ్యంతోపాటు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి, ఆచరణలో వాటిని పరిమితం చేశారని విమర్శించారు. బీసీలు కేవలం ఓట్లు వేసే వర్గంగా కాకుండా, పాలనలో తమ వాటా కోరుకునే స్థాయికి ఎదిగారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగడం సామాజిక చైతన్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టి, బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు విద్య, ఉద్యోగాలు, బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయం చేయాలని కోరారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక

బీసీ హక్కుల సాధన సమితి తాండూర్ మండల అధ్యక్షుడిగా ముత్తే శంకర్, కార్యదర్శిగా వాసాల నాగరాజు, కోశాధికారిగా పంబాల సరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌన్సిల్ సభ్యులుగా గడ్డ శ్రీ బిక్షపతి, బొందుగుల నరేష్, దాసరి లక్ష్మి, భోగి కృష్ణ, కొండు సాయికుమార్, కవ్వాల సుప్రియ, సైదం సుమలత, వాసాల సాయికుమార్, ఉప్పుల అశోక్, గజ్జల వెంకన్న, కోట మొండిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ అతిథిగా హాజరయ్యారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాత్నాల ప్రాజెక్ట్ నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్: సాత్నాల ప్రాజెక్ట్ కాలువల ద్వారా పంటల సాగు కోసం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టు అధికారులు చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. సాత్నాల ప్రాజెక్టు పరిధిలోని సుమారు 28 వేల నుంచి 30 వేల ఎకరాల ఆయకట్టు పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. మొత్తం 35 రోజుల ప్రణాళికతో మూడు విడతలుగా సాగునీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రైతుల పంటలకు సాగునీరు అందించడంతో పాటు, రాబోయే వేసవిలో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులో కొంత నీటిని నిల్వ ఉంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతులు సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. ప్రతి ఎకరాకు సాధ్యమైనంత మేర సాగునీరు అందేలా రైతులు



సహకరించాలని కోరారు. సాగునీటి అవసరాలు, తాగునీటి అవసరాలను సమతుల్యం చేసుకుంటూ నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సర్పంచులు, నాయకులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరుల స్ఫూర్తితో గజ్వేల్‌లో సైకిల్ ర్యాలీ

**- భారీగా తరలివచ్చిన విద్యార్థులు**

**- స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

**- విద్యార్థులకు పోలీసుల పిలుపు**

గజ్వేల్, 27 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం గజ్వేల్ పట్టణంలో పాఠశాల విద్యార్థులతో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సంయుక్తంగా పర్యవేక్షించారు. ఈ సైకిల్ ర్యాలీ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమై, బసవేశ్వర విగ్రహం మీదుగా గజ్వేల్ పోలీస్ స్టేషన్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవికుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజల రక్షణ కోసం




విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే పోలీస్ సంస్మరణ దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. వారి త్యాగాలను ప్రజలకు, నేటి యువతకు తెలియజేసేందుకు ఈ సైకిల్ ర్యాలీని చేపట్టాం అని తెలిపారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్ల వినియోగానికి దూరంగా ఉంటూ, తమ అమూల్యమైన సమయాన్ని చదువుపై కేటాయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన నిషీధర్ రెడ్డి..

రేగొండ అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర ). సోమవారం రేగొండ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన హరికిషోర్, అఖిల్‌లు ప్రస్తుతం హనుమకొండలోని గార్డెన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి మంగళవారం గార్డెన్ హాస్పిటల్‌కు వెళ్లి హరికిషోర్, అఖిల్‌లను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అవసరమైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.



# దాడులతో గొంతు నొక్కలేరు..

## - దేవి రవీందర్‌పై దాడిని ఖండించిన దళిత ప్రజా సంఘాలు

కుకునూరుపల్లి, అక్టోబర్ 27,విజన్ ఆంధ్ర : తెలంగాణ ఉద్యమకారుడు, గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నేత దేవి రవీందర్‌పై దాడి చేయడం పిరికిపంద చర్య అని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం లకుడారం గ్రామంలో దేవి రవీందర్‌ను కలిసి ఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దసరా, బతుకమ్మ పండుగల సమయంలో అల్లర్లు సృష్టించడం, దేవి రవీందర్‌పై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఈ ఘటన వెనుక మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. దళితుల ఫిర్యాదుపై మొదట ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులను అరికట్టకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేపీసీ చైర్మన్ ఆస లక్ష్మణ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి



తుమ్మ శ్రీనివాస్, న్యాయవాది పల్లెటూరి ప్రసాద్, రాజేందర్, సతీష్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 38 కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు



మందమర్రి, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర) : సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 38 ఎన్.సి.డబ్ల్యు.ఏ కార్మికులకు క్వార్టర్లు కేటాయించినట్లు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ తెలిపారు. మంగళవారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ ఆవరణలో క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తంగా 142 క్వార్టర్లు అందుబాటులో ఉండగా 149 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ నిర్వహించి 38 క్వార్టర్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

# కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జన్నారం, అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయులు తమ ప్రతిభతో జిల్లా, రాష్ట్ర, అంతర్జా తీయ స్థాయిలో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కన బరిచి, ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్న ఉపా ధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మంగళవారం రోజున పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ఉ త్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపా ధ్యాయులు గుండా రాజన్నను అదేవిధంగా ఫిన్లాం డ్ దేశం వెళ్లొచ్చి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నా పాఠశాల సీనియర్ ఉపా ధ్యాయులు దాముక కమలాకర్ ఎన్ ఎంఎంఎస్ లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న గణిత ఉపా ధ్యాయులు ఎదులపురం గోవర్ధన చారి అదేవిధం గా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కొట్టే రాజన్నలను గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయు లు నోముల మధుసూదన్, వార్డు సభ్యులు సాయి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి జ్ఞాపికలను అందజేసి శాలువలతో ఘనంగా సన్మా నించారు. అనంతరం సర్పంచ్ నరేష్ మాట్లాడు తూ కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ అంకితభావం, కృషి, నిబద్ధతతో పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారని కొనియాడారు. పాఠశాల విద్యా ర్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ



ఫలితాలు సాధించడంతోపాటు,ఎన్ ఎం ఎం ఎస్ వంటి ప్రతి ష్టాత్మక పోటీ పరీక్షల్లోనూ విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించ డం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మ ధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత స్థానా లకు ఎదిగే అవకాశాలు లభిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకా రం ఉన్నాయని పేర్కొంటూ, అవార్డులు అందుకు న్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ జే శారు.

# 20 రోజులకే చిరిగిన మల్చింగ్ కవర్లు..

- ఎకరాకు రూ.20 వేల పెట్టుబడి వృథా..
- కంపెనీ స్పందించడం లేదంటూ రైతుల ఆవేదన
- నాణ్యతపై విచారణ జరిపి న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి.

భూపాలపల్లి, అక్టోబర్ 27(విజన్ ఆంధ్ర ) పంట సాగులో పెట్టుబడులు పెరిగి ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిరప రైతులకు మల్చింగ్ కవర్ల రూపంలో మరో నష్టం ఎదురైంది. వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కవర్లు పొలాల్లో వేసిన 20 రోజులు కూడా గడవకముందే చిరిగిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు సుమారు రూ.20 వేల వరకు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని ఆవేదన చెందుతున్నారు. భూపాలపల్లి మండలం దూదేకులపల్లి, గొల్లబుద్ధారం తదితర సమీప గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఏ బీ గ్రీన్జోన్ అగ్రిమెచ్ ఇండియా ప్రై లిమిటెడ్ కంపెనీకి చెందిన మల్చింగ్ కవర్లను కొనుగోలు చేసి మిరప పంట పొలాల్లో వినియోగించారు. ఎకరాకు సుమారు రూ.15 వేలతో కవర్లు కొనుగోలు చేయగా, వాటిని పొలాల్లో పరిచేందుకు కూలీలకు మరో రూ.5 వేల వరకు ఖర్చు చేసినట్లు రైతులు తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 100 ఎకరాల వరకు కవర్లు వినియోగించినట్లు పేర్కొన్నారు.20 రోజులకే చిరుగుళ్లు

కలుపు నివారణ, నేలలో తేమ సంరక్షణతో పాటు పంట నిర్వహణ సులభతరం అవుతుందనే ఉద్దేశంతో రైతులు మల్చింగ్ కవర్లను వినియోగిస్తుంటారు. అయితే, పొలాల్లో పరిచిన కొద్ది రోజులకే కవర్లు పలుచోట్ల చినిగిపోవడం, పగుళ్లు ఏర్పడటం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో కవర్ల కోసం పెట్టిన పెట్టుబడితో పాటు వాటిని పరిచేందుకు చేసిన కూలీ ఖర్చు కూడా వృథా అయిందని వాపోతున్నారు. మళ్లీ కొత్త కవర్లు వేయాల్సి వస్తే అదనపు ఆర్థిక భారం తప్పదని ఆందోళన చెందుతున్నారు.



ఫోన్ చేసినా స్పందన లేదంటూ ఆరోపణలు

కవర్లు దెబ్బతిన్న విషయాన్ని కంపెనీ ప్రతినిధులు, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల నుంచి డబ్బులు తీసుకుని ఉత్పత్తులు విక్రయించిన కంపెనీ, సమస్య ఎదురైనప్పుడు బాధ్యత తీసుకోవాలని కోరుతున్నారు.

సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి కవర్ల నాణ్యతను పరీక్షించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. నాణ్యతలో లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# పీహెచ్‌సీలో అమ్మఒడి కార్యక్రమం

## --గర్భిణులకు వైద్య పరీక్షలు, ఆరోగ్యంపై అవగాహన

భిక్కనూర్, అక్టోబర్ 27 ( విజన్ ఆంధ్ర ): భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యురాలు డాక్టర్, యేమీమా ఆధ్వర్యంలో చేపట్టారు. బస్వాపూర్, రామేశ్వరపల్లి, కాచాపూర్ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు అందించారు.

కార్యక్రమంలో భాగంగా గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని వైద్యురాలు పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు అందించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాధాన్యత, తల్లి ఆరోగ్యం, శిశువు ఎదుగుదల వంటి అంశాలపై ఆరోగ్య విద్యను అందించారు. సాధారణ ప్రసవానికి అనుకూలంగా ఉండేందుకు వైద్యుల సూచనల మేరకు చేయాల్సిన వ్యాయామాల గురించి వివరించారు.

– రక్తహీనతపై ప్రత్యేక దృష్టి.

గర్భిణీ స్త్రీల్లో రక్తహీనతను గుర్తించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించి



అవసరమైన వారికి తగిన చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలకు అవసరాన్ని బట్టి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు అందించినట్లు తెలిపారు. గర్భధారణ సమయంలో రక్తహీనతను నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవాలని సూచించారు.

నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని వైద్యురాలు వివరించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు.

గ్రామాల్లో చర్మంపై మచ్చలున్న వారి గుర్తింపు..

మరోవైపు మండలంలోని అన్ని గ్రామాల్లో చర్మంపై మచ్చలు ఉ న్నవారిని గుర్తించేందుకు ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తున్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిని గుర్తించి అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్స అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

ప్రజలు ఆశా కార్యకర్తలకు సహకరించి తమకు ఉన్న ఆరోగ్య సమస్యలను తెలియజేయాలని ఆరోగ్య సిబ్బంది సూచిస్తున్నారు. అనుమానాస్పద మచ్చలు లేదా చర్మంలో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

# నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

## - రక్తదానం.. ప్రాణదానంతో సమానం
## - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపు



మెదక్, అక్టోబర్ 27:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 9 గంటల నుంచి మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిబిరంలో యువత, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.
రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు, ప్రసవ సమయంలో రక్తం అవసరమైన మహిళలకు రక్తం ఎంతో కీలకమని తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.
పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని, ఆరోగ్యంగా ఉన్న అర్హులైన వ్యక్తులు వైద్య సిబ్బంది సూచనల మేరకు రక్తదానం చేయాలని ఎస్పీ సూచించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.


# నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

## - రక్తదానం.. ప్రాణదానంతో సమానం
## -జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపు

మెదక్, అక్టోబర్ 27:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం 9 గంటల నుంచి మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిబిరంలో యువత, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.
రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు, ప్రసవ సమయంలో రక్తం అవసరమైన మహిళలకు రక్తం ఎంతో కీలకమని తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.





పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని, ఆరోగ్యంగా ఉన్న అర్హులైన వ్యక్తులు వైద్య సిబ్బంది సూచనల మేరకు రక్తదానం చేయాలని ఎస్పీ సూచించారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.


# సదాశివపేటలో భారీగా గంజాయి మొక్కల స్వాధీనం

## - ఇద్దరు నిందితుల అరెస్ట్
## - గంజాయి సాగు చేస్తే 'రైతు భరోసా' సబ్సిడీలను రద్దు చేస్తామని ఎక్సైజ్ అధికారుల హెచ్చరిక

సంగారెడ్డి : డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : సదాశివపేట మండల పరిధిలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలు అలాగే ఎండు గంజాయిని ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కె. శ్రీనివాసరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..
ఈ నెల 26న సదాశివపేట మండలం కోనాపూర్ శివారులోని సర్వే నంబర్ 206లో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించి, అక్కడి నుంచి 55 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి పండిస్తున్న మహ్మద్ ఖదీర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.
అలాగే మరో నమ్మదగిన సమాచారం మేరకు, అంకెనపల్లి గ్రామంలోని గొండ్ల విఠల్ గౌడ్ ఇంటిపై అధికారులు దాడి చేశారు. అక్కడ 150 గ్రాముల ఎండు గంజాయితో పాటు 10 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. రైతు భరోసా సబ్సిడీలను నిలిపివేస్తాం పట్టా భూముల్లో ఎవరైనా నిషేధిత గంజాయి సాగు చేసినట్లు తేలితే, వారికి ప్రభుత్వం



అందించే 'రైతు భరోసా' పథకాన్ని సబ్సిడీలను నిలిపివేయడం జరుగుతుందని ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఎవరైనా గంజాయి సాగు చేసినా లేదా విక్రయించినా వెంటనే ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ దాడులలో ఏఎస్పీ అభినవ్ రెడ్డి, సీఐ సరిత, ఎస్ఐ సృజన్, హెడ్ కానిస్టేబుళ్లు కుద్దూస్, మహేశ్వర్, కానిస్టేబుళ్లు కుమార్, మహేశ్వర్, ఖదీర్, జ్యోతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా సిబ్బందిని మెదక్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య ప్రత్యేకంగా అభినందించారు.

# ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏపై కలెక్టర్‌కు జేఏసీ విజ్ఞప్తి



## = జీహెచ్ఎంసీ పరిధిలో 8 కి.మీ. లోపు ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలి
## = ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి
## = జిల్లా కలెక్టర్‌ను కోరిన ఉద్యోగుల జేఏసీ నేతలు
## = జీహెచ్ఎంసీ పరిధి నుంచి 8 కిలోమీటర్ల లోపు పనిచేసే ఉద్యోగులకు వర్తింపు
## = 24 శాతం ఇంటి అద్దె భత్యం మంజూరుకు చర్యలు తీసుకోవాలి
## = ఆర్థిక శాఖ అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి

ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 27(విజన్ ఆంధ్ర ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధి నుంచి 8 కిలోమీటర్ల లోపు కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 24 శాతం ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ఆర్థిక శాఖ అనుమతి కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డాక్టర్ కే. రామారావు విజ్ఞప్తి చేశారు.
గతంలో జీహెచ్ఎంసీ పరిధి నుంచి 8 కిలోమీటర్ల లోపు పనిచేస్తున్న ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేసేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అనుమతి ఇచ్చినట్లు సంబంధిత ఉత్తర్వుల్లో పేర్కొన్నారని వారు తెలిపారు. అయితే, ప్రభుత్వం జారీ చేసిన తదుపరి ఆదేశాల ప్రకారం ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా హెచ్ఆర్ఏ, నగర పరిహార భత్యం (సీసీఏ) లేదా ఇతర భత్యాల పెంపు, సవరణలకు అనుమతించరాదని సంబంధిత శాఖల అధికారులకు సూచనలు జారీ అయ్యాయని వివరించారు.
ఈ నేపథ్యంలో ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ మంజూరు అంశాన్ని పరిశీలించి, ప్రభుత్వ ఆర్థిక శాఖ అనుమతి పొందేందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని కలెక్టర్‌ను కోరినట్లు జేఏసీ నాయకులు వెల్లడించారు. ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనేష్ కుమార్ నోరి, నూతనకంటి వెంకట్, శాంతిశ్రీ, రేవతి, నర్సిరెడ్డి, రాకేష్, శ్రీనివాస్, సైదమ్మ, అనిత, నాగేశ్వరరావు, మహేష్, సూర్య జ్యోత్స్న, రాణి, ప్రమీల, రంగయ్య, గోపాల్ నాయక్, శ్రీధర్ రెడ్డి, శేఖర్, వాణి, గౌస్, తేజ, రాములు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బచావో -- దేశ్ బచావో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఓటర్ల జాబితా పరిశీలనకు మండల, డివిజన్ స్థాయిలో సమావేశాలు.. గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి.

భూపాలపల్లి అక్టోబర్ 27 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో "ఓటు బచావో -- దేశ్ బచావో" కార్యక్రమంపై విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ కేబీఆర్ నాయుడు గారు, టీపీసీసీ సమన్వయకర్త అరికెల నర్సారెడ్డి గారు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు , ఐత ప్రకాష్ రెడ్డి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, అసెంబ్లీ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కె.బీ.ఆర్ నాయుడు ఏఐసిసి అబ్జర్వర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియలో భాగంగా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పేదలు, దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీలు, సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. రెండో దశలో భాగంగా బూత్ స్థాయి ఏజెంట్ల (దీూాల) సమావేశాలు

జిల్లాలోని అన్ని మండలాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి, బూత్ స్థాయి ఏజెంట్లకు (దీూాలకు) ఓటర్ల జాబితా పరిశీలనపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలని నాయకులు తెలిపారు. ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, గతంలో ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ ప్రస్తుతం జాబితాలో పేరు కనిపించని ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. ఎవరెవరి పేర్లు తొలగించబడ్డాయి, ఏ కారణంతో తొలగించబడ్డాయి, సంబంధిత ఓటర్లు ప్రస్తుతం నివసిస్తున్నారా, వారి ఓటు హక్కుకు సంబంధించిన సమస్య ఏమిటి అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని పేర్కొన్నారు. పరిశీలనలో గుర్తించిన వివరాలను సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ల



ద్వారా సేకరించి, బీసీసీలు (దీజజలు), పీసీసీ (ాజజ)లకు పార్టీ నిర్దేశించిన విధానంలో నివేదించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తిరిగి చేర్చేందుకు అవసరమైన ఫారం-6, ఫారం-8 దరఖాస్తులు, తప్పుగా తొలగింపులకు సంబంధించిన ఫారం-7 వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మూడో దశలో గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన

గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామసభలు నిర్వహించి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ వల్ల ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, ఓటర్ల పేర్ల తొలగింపు విధానం, ఓటు హక్కును కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజలకు వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాల్లో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలతో కలిసి పరిశీలించి, పేర్లు లేని వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు.

బూత్ స్థాయిలో ఇంటింటి పరిశీలన చేపట్టి, ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు, తప్పులు ఉన్నవారు, మరణించినవారిగా పొరపాటున నమోదు చేయబడినవారు, ఇతర ప్రాంతాలకు మారినట్లు తప్పుగా చూపబడినవారి వివరాలను వాస్తవ పరిస్థితులతో సరిపోల్చాలని తెలిపారు. ఆధారాలతో కూడిన సమాచారాన్ని సేకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్టీ నాయకత్వానికి నివేదించాలని పేర్కొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

ఓటర్ల జాబితా పరిశీలన అనేది కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దీూాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేయించేందుకు ప్రజలకు సహకరించాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్ల పేర్లు తొలగించకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న "ఓటు బచావో -- దేశ్ బచావో" మహా ర్యాలీని విజయవంతం చేయాలి. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న "ఓటు బచావో -- దేశ్ బచావో" మహా ర్యాలీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ఈ ఉద్యమంలో భాగస్వాములై, ఓటు హక్కు పరిరక్షణ సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ తోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మునిస్పల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, భాస్కరరావు, ఉన్న రవి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అశోక్, దేవేందర్ రెడ్డి, ఓంప్రకాష్, అనిల్, రఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు భువన సుందర్, ఓరం సమ్మయ్య, రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి, స్వప్న రెడ్డి, ఫ్రంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోరిక సమ్మయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఏ. కురవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మాలతి, పద్మ, కోమల, ఆలయ కమిటీ చైర్మన్ సమ్మయ్య, కౌన్సిలర్లు సహదేవుడు, అరుణ్ రావు, బౌత్ రాజేష్, ఓరుగంటి రాధా, ధరావత్ శారద, బండం పద్మారెడ్డి, పొనగంటి శీను తదితరులు పాల్గొన్నారు.

# చలి కాలం వచ్చేసింది!

## రెండు మూడు రోజుల్లోనే గజగజ వణుకుతున్న తెలంగాణ

## – సీజన్‌లో తొలిసారి 13 డిగ్రీలు!

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 27: తెలంగాణలో చలి కాలం అడుగుపెట్టేసింది. గత రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయింది.

రాత్రి 7 గంటలు దాటగానే చలిగాలులు ప్రారంభమవుతున్నాయి. ఉదయం 5 గంటలకే పొగమంచు కమ్ముకుంటోంది. ప్రజలు గజగజ వణుకుతూ స్వెట్టర్లు, దుప్పట్లు, మఫ్లర్లు బయటకు తీశారు.

ఇది కేవలం హైదరాబాద్‌లోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కనిపిస్తున్న మార్పు.

శివారులో 13 డిగ్రీల రికార్డు!

శివారు ప్రాంతాల్లో చలి విపరీతంగా ఉంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో కనిష్ఠ ఉష్ణోగ్రత ఏకంగా 13 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇది సాధారణ ఉష్ణోగ్రత కంటే 5.3 డిగ్రీలు తక్కువ.

వికారాబాద్ జిల్లా పెద్దేముల్‌లో 14.7 డిగ్రీలు నమోదైంది. ఈ సీజన్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రత 15 డిగ్రీల లోపు నమోదవ్వడం ఇదే తొలిసారి.

హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రత 4-5 డిగ్రీలు పడిపోయింది.




రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల 15 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

ఎందుకు ఇంత చలి పెరిగింది?

వాతావరణ శాఖ ప్రకారం, ఆకాశం స్పష్టంగా మారడం, ఉత్తర దిశ నుంచి చల్లని గాలులు వీయడమే ప్రధాన కారణం.

గత కొన్ని వారాలుగా మేఘాలు, తేమతో ఉన్న వాతావరణం ఇప్పుడు తొలగిపోయింది. దీంతో భూమి నుంచి వేడి బయటకు పోయి రాత్రిపూట ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలిగాలుల తీవ్రత మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

ఉదయం పొగమంచు - రాత్రి చలిగాలులు

ఉదయం పూట పలు ప్రాంతాల్లో పొగమంచు కురుస్తోంది. శివారు రహదారులు, ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లో దృశ్యమానత తగ్గుతోంది. వాహనదారులు హెడ్‌లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణిస్తున్నారు.

రాత్రి 7 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు చలి ఎక్కువగా ఉంటుందని అంచనా. వచ్చే 48 గంటల్లోనూ ఉదయం మంచు, పాక్షికంగా మేఘావృతమైన ఆకాశం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

ప్రజలు చలిని ఆస్వాదిస్తూ, జాగ్రత్త పడుతున్నారు

చలి పెరగడంతో రోడ్లపై టీ కొట్ల ముందు జనం గుమిగూడి వేడి వేడి చాయ్ తాగుతూ చలికాచుకుంటున్నారు. ఉదయం వాకింగ్ చేసేవారు సమయాన్ని మార్చుకుంటున్నారు. పిల్లలకు స్వెట్టర్లు వేయాల్సిన అవసరం ఏర్పడింది.

వైద్యులు సూచిస్తున్న దాని ప్రకారం, ఉదయం, రాత్రి సమయాల్లో వృద్ధులు, చిన్న పిల్లలు వెచ్చని దుస్తులు ధరించడం మంచిది. జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు రాకుండా ఉండాలంటే వేడి నీరు తాగి, పోషకాహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.



# నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

## కాంగ్రెస్ పార్టీ యువా నాయకుడు ఆత్రం అనిల్ కుమార్

లింగాపూర్ అక్టోబర్ 27(విజన్ ఆంధ్ర )ఎల్ నినో ప్రభావాల నేపథ్యంలో లింగాపూర్ మండల ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల యూవ నాయకుడు ఆత్రం అనిల్ కుమార్, సూచించారు.రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగులో నీటి పొదుపు పద్ధతులు పాటించాలని తెలిపారు.మండల యువత ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహనను కల్పించారు,,ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయనిఅవే కాకుండా ప్రజలే సొంతంగా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం చేపట్టాలని ప్రజలను .కోరారు.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ జిల్లా (ఎస్,టీ )సేల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి,చవాన్ సునీల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,జాదవ్ రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు,సడమకి,సీతారాం,తదితరులు పాల్గొన్నారు.

# చిల్పూరుగుట్ట ఆలయ హుండీ ఆదాయం రూ.13.12 లక్షలు

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, అక్టోబర్ 27, (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా చిల్పూరు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ జోన్ పర్యవేక్షకులు ఎన్ నిఖిల్ ఆధ్వర్యంలో ఈ లెక్కింపు ప్రక్రియ కొనసాగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకల ద్వారా ఇప్పటివరకు మొత్తం రూ.13,12,101 ఆదాయం సమకూరింది. స్వామివారిపై భక్తులు చూపుతున్న విశేష భక్తి, విశ్వాసానికి హుండీ ఆదాయం నిదర్శనంగా నిలుస్తోంది. హుండీల లెక్కింపులో నగదుతో పాటు మిశ్రమ వెండి, బంగారు వస్తువులు కూడా లభ్యమయ్యాయి. అదేవిధంగా జపాన్, ఇంగ్లాండ్‌తో పాటు ఆఫ్రికా దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ నోట్లు కూడా హుండీలలో లభించడం విశేషం. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటూ కానుకలను హుండీలలో సమర్పిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ లెక్కింపు



కార్యక్రమంలో వచ్చిన నగదు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీ వివరాలను నమోదు చేశారు. ఆలయానికి భక్తుల నుంచి సమకూరుతున్న కానుకలతో దేవస్థాన ఆదాయం పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పాలక మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వల కోసం చర్యలు

చిలిపిచేడ్ అక్టోబర్ 27 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలోని అంతారం గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన జలసిరిలో భాగంగా ఎల్ నీ నో ప్రభావం వల్ల గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి నీటి కుంటలు, బోరు బావులు ఎండిపోవడం జరుగుతుంది కాబట్టి వాటిని పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని రాబోయే తరానికి నీటి ఎద్దడి లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో గ్రామ సర్పంచ్ పంబాల భాగ్యలక్ష్మి భూరేష్ ఆధ్వర్యంలో పలు బోర్వెల్ రీఛార్జిలకు, కమ్యూనిటీ సోకేపీట్స్,డ్రైనేజ్ సోఫిట్స్ లకు ముగ్గు వేయించారు. అతి త్వరలో ఈ నీటి నిల్వ కు సంబంధించిన అన్నింటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శాలిని, వీబీజీ రామ్ జి టీ ఏ విట్టల్, పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్ ఉపసర్పంచ్ యాదయ్య, గణేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు గ్రామ ఉపసర్పంచ్ గారిని పరామర్శించిన వినయ్ కుమార్ రెడ్డి.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 27 ( విజన్ ఆంధ్ర) ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు గ్రామ ఉప సర్పంచ్ ఏలేటి మోహన్ రెడ్డి గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారి గృహంలో ఉప సర్పంచ్ గారిని మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంట నారాయణ గారిని పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు బాధిత కుటుంబాలను ఆయన సందర్శించారు.

మరియు వారితో పాటు పాల్గొన్న ఆలూర్ గ్రామ విడిసి సభ్యులు నిజామాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి గారు.

ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ గారు.

ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ దామోదర్ గారు కౌన్సిలర్లు నవీన్ గారు డార్లింగ్ రమేష్ గారు కాంగ్రెస్ నాయకులు మాజీ





మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ గారు దెగం శ్రీనివాస్ గౌడ్ గారు వెంగళరావు గారు సంతోష్ గౌడ్ గారు ఆలూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోరియస్ హై స్కూల్ ను సందర్శించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య ఐపీఎస్

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 27 ( విజన్ ఆంధ్ర)

ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి గ్రామ శివారులో ఉన్న గ్లోరియస్ హైస్కూల్లో సందర్శించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి సాయి చైతన్య ఐపీఎస్. సందర్శించారు

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సామాజిక అవగాహన కల్పించాలి.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు.

పాఠశాలలో అమలు చేస్తున్న విద్య విధానం విద్యార్థులకు బోధిస్తున్న పద్ధతులు వారికి అందిస్తున్న భోజన వసతులు ఇతర మౌలిక సదుపాయాల గురించి యజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధి వారి దయనందిన జీవన పరిస్థితులు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ విద్యార్థుల



పట్ల పాఠశాల యజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్య భద్రత క్రమశిక్షణ వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని సూచించారు.

విద్యతోపాటు సమాజం పట్ల బాధ్యత మంచి నడవడిక మానవియా విలువలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం కూడా ఎంతో అవసరమని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించేలా యజమాన్యం ఉపాధ్యాయులు తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో పాఠశాలల పాత్ర కీలకమని వారికి సురక్షితమైన అహ్లాద కరమైన విద్య వాతావరణన్ని కల్పించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీబీ శ్రీ వెంకటేశ్వర రెడ్డి ఆర్మూర్ సిఐ మరియు పోలీసు సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుడు కొమురం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 27 : నైజాం పీడనపై సాయుధ పోరాటం సల్పి ఆదివాసీల హక్కుల కోసం అసువులు బాసిన మహోన్నత గిరిజన పోరాట యోధుడు కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గిరిజన విద్యార్థుల సమక్షంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు తిరుపతి నాయక్ మరియు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ జల్,జంగిల్, జమీన్ నినాదంతో గిరిజనుల ఆత్మగౌరవ పోరాటానికి పిలుపునిచ్చిన అమరవీరుడు కొమురం భీమ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల కోసం భీమ్ చేసిన పోరాటం నేటి విద్యార్థులకు,యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. కొమురం భీమ్ అడుగుజాడల్లో నడుస్తూ గిరిజన సమాజ పురోగతికి కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వర్ధంతి వేడుకల్లో నాయక్ బీజేపీ గిరిజన మోర్చా నాయకులు గుగులోతు లక్ పతి నాయక్,బానోతు సుమన్ నాయక్,సంజీవ్ నాయక్,శ్రీకాంత్,రాజు పెద్ద సంఖ్యలో గిరిజన విద్యార్థులు,నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపుల పంపిణీ

ముధోల్ :అక్టోబర్ 27:విజన్ ఆంధ్ర : రైతులకు సాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచి, నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల దిగుబడిని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేస్తోంది. ఆధునిక సాగునీటి పద్ధతులను ప్రోత్సహించడంలో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

స్ప్రింక్లర్ పైపుల వినియోగంతో పంటలకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించవచ్చు. తద్వారా నీటి వృథాను అరికట్టడంతో పాటు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధానం రైతులకు సాగు ఖర్చులను తగ్గించడంలోనూ, పంటల నాణ్యతను మెరుగుపరచడంలోనూ దోహదపడుతుంది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సౌకర్యాన్ని రైతులుసద్వినియోగంచేసుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు. ఆధునిక సాగునీటి పద్ధతులను అవలంబించి, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ



వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముధోల్ సర్పంచ్ శభానా ఎజాజుద్దీన్ ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయిఅధికారులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా పాఠశాలలో 40 ట్రంకు పెట్టెలు,10 రేకు సీట్లు స్క్రాప్‌కు

## - ప్రత్యేక అధికారి ఇందిరపై ఆరోపణలు..

## - ఎంఈఓ సమాధానంపై అనుమానాలు.

చౌటకూర్, అక్టోబర్ 27 : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రభుత్వ సామగ్రి స్క్రాప్‌కు తరలించారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. పాఠశాలలోని 40 ట్రంకు పెట్టెలు,10 రేకు సీట్లు స్క్రాప్ దుకాణానికి విక్రయించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఇందిర పాత్రపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన సామగ్రిని విక్రయించేందుకు సంబంధిత అధికారుల అనుమతి తీసుకున్నారా.. అనుమతి లేకుండా 40 ట్రంకు పెట్టెలు,10 రేకు సీట్లను ఎలా తరలించారు... వాటిని ఎంత మొత్తానికి విక్రయించారు. వచ్చిన నగదును పాఠశాల ఖాతాలో జమ చేశారా...అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఎంఈఓ సమాధానంపై పలు అనుమానాలు :

ఈ విషయంపై ఎంఈఓ శంకర్‌ను వివరణ కోరగా,ఎలాంటి పర్మిషన్



లేకున్నా ట్రంకు పెట్టెలను విక్రయించవచ్చని సమాధానం ఇస్తూ విషయాన్ని దాటవేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వ పాఠశాల సామగ్రి విక్రయానికి సంబంధించి నిబంధనలు ఏమిటన్న దానిపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. 40 ట్రంకు పెట్టెలు,10 రేకు సీట్లు ఎక్కడికి తరలించారు..ఎవరి అనుమతితో విక్రయించారు... ఎంత మొత్తానికి విక్రయించారు, అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల స్టాక్ రిజిస్టర్,ఇతర రికార్డులను పరిశీలించి,ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థులు బాల్యం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - రబింద్ర ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ముథోల్, అక్టోబర్ 27: విజన్ ఆంధ్ర : విద్యార్థులు బాల్యం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నిర్మల్ జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా జడ్జి పోరిక రవీందర్‌రావు, ముథోల్ ఎస్ఐ బీట్ల పెర్సిస్న్పొంచారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహనకల్పించడంతోపాటు బాలల హక్కులు, బాధ్యతలు, చట్టవిరుద్ధ కార్యకలాపాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించేందుకు ముథోల్‌లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పోరిక రవీందర్‌రావు, ముథోల్ ఎస్ఐ బీట్ల పెర్సిస్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులుచదువుతోపాటు సమాజంలో అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని సూచించారు. బాలల హక్కులు, విధులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా మంచి పౌరులుగాఎదగవచ్చన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని తెలిపారు. జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నేటి యువత మాదకద్రవ్యాల బారినపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, విద్యార్థులు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, వాటి వల్ల పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసినా, తమకు లేదా ఇతరులకు ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నా వెంటనే తల్లిదండ్రులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు నేరాలకు పాల్పడిన సందర్భాల్లోనూ చట్ట ప్రకారం చర్యలు తీసుకునే నిబంధనలు ఉన్నాయని వివరించారు. చిన్న వయస్సులోనే తప్పు మార్గంలో వెళ్లకుండా, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా లేదా ఇతర మార్గాల్లో అడిగినా ఓటీపీలు (ఆౌ), వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకోవాలని, అవసరానికి మించి మొబైల్ వాడటం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతోపాటు ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ గేమ్స్, తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థినులు తమ భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని,




అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మకూడదని తెలిపారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

తల్లిదండ్రులను గౌరవించాలి

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తారని, వారి సేవలు వెలకట్టలేనివని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి వారిని గౌరవించాలని, వారి ఆశయాలను నెరవేర్చేలా మంచి మార్గంలో నడుచుకోవాలని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా చట్టబద్ధమైన మార్గాలను ఆశ్రయించాలని, న్యాయం పొందేందుకు న్యాయస్థానాలను సంప్రదించవచ్చని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్. ప్రతాప్. గంగాధర్. ఉపాధ్యాయులు మరియు జిల్లా జడ్జి పోరిక రవీందర్‌రావు, ఎస్ఐ బిట్ల పెర్సిస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. వారిని శాలువాలతోసన్మానించారు.